




ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి -కందుకూరు

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతోపాటు కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ మండలాల కౌన్సిల్ సందర్భంగా ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ఎంఎల్‌సి ఎన్నికలు మార్చి నెలలో జరగబోతున్నాయన్నారు. తాను ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడ తున్నానన్నారు. తనను ఆదరిస్తే వారి సమస్యల పరిష్కారం మండలిలో వాయిస్ వినిపిస్తానన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో భారీగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. 50,000 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. డిఎస్‌సి గురించి ప్రభుత్వం మాట్లాడటం లేదన్నారు. బాలికల విద్య కోసం ఏర్పాటు చేసిన కేజిబివి లలో పనిచేసే ఉపాధ్యాయిని లకు ఆ స్కూల్స్ లో నేటికీ రెగ్యులర్ పోస్టులు కేటాయించకుండా ఆ స్కూల్స్‌ను ఇంటర్ వరకు పొడిగించారన్నారు. . పీజీలు, బిఎడ్‌లు చేసిన వారిని ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయిని లుగా నియమించి వారికి అతి తక్కువ జీతం ఇవ్వడం దారుణం అన్నారు. రాష్ట్రంలోని ఎంపిడిఓ, ఎంఆర్ఓ, ఆర్‌డిఓ, డిఇఓ, టిటిడి, వెలుగు, అంగన్వాడీ కార్యాలయంలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను నియమించి ఆ పోస్టులు రెగ్యులర్ చెయ్యకుండా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం, ఖాళీ పోస్టుల భర్తీ కోసం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు రెగ్యులర్ కోసం, సిపిఎస్ రద్దు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని మీగ డ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

'సిపిఎస్'ను రద్దు చేయాల్సిందే..!

సంకల్ప దీక్షకు యుటిఎఫ్ మద్దతు



దీక్షల్లో నినాదాలు చేస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎస్‌ను చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన సంకల్ప దీక్షను ప్రభుత్వం విచ్ఛిన్నం చేయ డాన్ని నిరసిస్తూ పిడిఎఫ్ ఎంఎల్‌సిలు, యుటిఎఫ్ రాష్ట్ర నాయ కులు చేపట్టిన 36 గంటల దీక్షలకు మద్దతుగా నగరంలోని జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఆదివారం చేపట్టిన ఈ దీక్షకు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎంసి అచ్చయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో తాను అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారన్నారు. అధి కారంలోకి వచ్చిన తరు వాత జిపిఎస్ పేరుతో సిపిఎస్ విధానాన్ని కొనసాగిం చాలని ప్రయ త్నిస్తూ ఉద్యోగులకు, ఉపాధ్యా యులకు నమ్మక ద్రోహం చేయడం సరికాదన్నారు. పాదయాత్రలు చేస్తున్న సమయంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో చేసిన హామీలు అమలు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యా యులు ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం నిర్భందం చేయడం దారుణ మన్నారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.సి అచ్చయ్య మాట్లాడుతూ నెల ప్రారంభమై ఐదు రోజులు అవుతున్నా ఉపాధ్యాయులకు ప్రభుత్వం వేతనాలు అందజేయలేదన్నారు. తాము దాచుకున్న పిఎఫ్ నగదును తమ అవసరాలకు అందజేయకుండా కాలయా పన చేయడం దారుణమన్నారు. ఆర్థిక పరిస్థితి దేశానికి ఆదర్శమంటూ ఆర్భా టంగా ప్రకటనలు చేస్తూ ఉద్యో గులకు ఒక్క డిఏ కూడా అందజేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎ.మురళీధరరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె ఖాజావల్లి, ఎ.హరిబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు కెవి శ్రావణ్‌కుమార్, వి.మాధవ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డితో మాట్లాడుతున్న అమరావతి రైతులు

ఎంఎల్ఎ 'కోటంరెడ్డి'కి అమరావతి రైతుల సంఘీభావం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి అమరావతి రైతులు సంఘీభావం ప్రకటించారు. ఆదివారం సాయంత్రం అమరావతి నుంచి వచ్చిన రైతులు ఎంఎల్ఎ కోటంరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. గతంలో న్యాయ స్థానం టు దేవస్థానం పాదయాత్ర సమయంలో జోరు వర్షంతో తడుస్తున్న తమను పరామర్శించారని, 'మీకు ఏం కావాలన్నా సాయం చేస్తానని భరోసా ఇచ్చారన్నారు. అప్పటి నుంచి వైసిపి ప్రభుత్వం ఆయనపై కక్ష సాధింపు చర్యలకు దిగిందని రైతులు తెలిపారు. తమ న్యాయమైన పోరాటానికి మద్దతు పలికిన కోటంరెడ్డికి అమరావతి రైతులు రుణపడి ఉంటారన్నారు. ఆయనకు న్యాయం జరుగుతుందన్నారు. ఎంఎల్ఎ వారిని పేరుపేరునా పలకరించారు. తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

పటిష్టంగా విజిబుల్ పోలీసింగ్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో అసాంఘిక, నేరపూరిత కార్యక్రమాలను కట్టడి చేసేందుకు పక్కాగా విజిబుల్ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి సిహెచ్ విజయరావు తెలిపారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. పోలీసులు, ఎస్ఈబి అధికారుల సమన్వయంతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రతి రోజు వాహనాల తనిఖీ చేస్తున్నాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఆరు బయట మద్యం సేవించడం, పేకాట, కోడి పందాలు, మాదక ద్రవ్యాల రవాణా కట్టడి చేసి జిల్లాలో శాంతియుత వాతావరణానికి ఎటువంటి భంగం కలగకుండా చర్యలు తీసు కుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఎస్ఈబి అధికారులు సంయుక్తంగా పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి రూ. 23,89,822 నగదు సీజ్ చేశామన్నారు. 129 కేసులు నమోదు చేసి 690 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ క్రమంలో 57 వాహనాలు, 56 మొబైల్స్ సీజ్ చేశామన్నారు. ప్రజలు ఎటువంటి భాయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.

ప్రత్యేక వైద్య శిబిరాలు


నెల్లూరు :స్థానిక సరస్వతి నగర్ సమీపంలోని చెన్నయ్ హాస్పిటల్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి చెన్నయ్‌కి చెందిన ప్రముఖ వైద్యనిపుణుల సేవలను జిల్లా వాసులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఆ సెంటర్ నిర్వాహకులు రమేష్ తెలిపారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చెన్నయ్ నుంచి ప్రముఖ వైద్యశాలలకు చెందిన వైద్యనిపుణులు తమ సెంటర్‌కు వచ్చి వైద్యసేవలందిస్తారన్నారు. చెన్నయ్‌కి చెందిన నోబుల్ వైద్యశాల, సిమ్స్ వైద్యశాల, మియాట్ వైద్యశాలలు వంటి ప్రముఖ వైద్యశాలలకు చెందిన వైద్యనిపుణులు నగరానికి విచ్చేసి సేవలందిస్తారన్నారు.

అరోగ్యకరమైన జీవన శైలితో కేన్సర్ నివారణ



ప్రజాశక్తి-నెల్లూరు : అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్ల కారణంగా క్యాన్సర్ వ్యాపిస్తోందని, క్యాన్సర్‌పై అవగాహన పెంచడంతోపాటు కళంకాన్ని రూపుమాపడమే లక్ష్యంగా మెడికవర్ హాస్పిటల్స్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆ వైద్యశాల మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రంగరామన్ పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ వైద్యశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయనతోపాటు డాక్టర్ ప్రియా మాట్లాడారు. క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సర్జికల్ ఆంకాలజి డాక్టర్స్ ముత్తు, డాక్టర్ అవినాష్ , మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రంగ రామన్, డాక్టర్ శ్రీవిద్య రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రియ, న్యూక్లియర్ మెడిసిన్ డాక్టర్ సాయి కష్ణ మోహన్ ,మెడికవర్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన అవసరం




మాట్లాడుతున్న అపోలో వైద్యులు

కేన్సర్ విషయంలో ప్రజల్లో అవగాహన మరింత పెరగాల్సిన అవసరం ఉందని, ఆపోలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలిపారు. నగరంలోని అపోలో స్పెషాలిటీ ఆస్పత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విలేకర్ల సమావేశం నిర్వహించారు. సీనియర్ ఆంకాలజీ వైద్యులు డాక్టర్ హరిత , సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మనిభిరాం మాట్లాడారు. నిత్యం తినే ఆహారంలో కాయగూరలు అధికంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు.

నేడు ఆదాల రాక..!

ఘన స్వాగత ఏర్పాట్లు



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఎంపి , నెల్లూరు రూరల్ వైసిపి ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి నేడు నగరానికి రానున్నారు. రూరల్ బాధ్యతల తీసుకున్న తర్వాత తొలిసారి ఆయన వస్తుండడంతో ఆ పార్టీ నేతలు భారీ ఘన స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. నెల్లూరు రూరల్ వైసిపి అంతా ఆదాలతోనే ఉందనే విషయాన్ని తెలిపేలా నాయకులు ఉన్నారు. నేడు మధ్యాహ్నం 2. గంటకు రేణిగుంట విమానాశ్రయం వచ్చి అక్కడ నుంచి 4 గంటలకు బుజబుజ నెల్లూరు చేరుకుంటారు. అక్కడ నుంచి భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తారు. కెవిఆర్, మద్రాస్ బస్టాండ్, విఆర్‌సి. మీదుగా ఇంటికి చేరుకుంటారు. దారిపొడువునా ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గజ మాలలు, భాణ సంచా పేల్చనున్నారు అక్కడ కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. వైసిపి నేతలం తా ఆయనకు స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే 26 మంది కార్పొరేట్లలో 15 మంది ఆదాల గ్రూపులో చేరినట్లు తెలిసింది. నాయకులు కూడా పెద్దఎత్తున ఆదాల చెంతకు వెళ్లారు. తన బలాన్ని ఆదాల మీడియాకు పరిచయం చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసం కోటంరెడ్డికి చెందిన కార్పొరేటర్లు, అనుచరులను ఆదాల గ్రూపు ఆహ్వానం పలుకుతోంది. అదాల వచ్చిన అనంతరం రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయో చూడాలి.

కార్మికులపై భారాలు మోపొద్దు : సిఐటియు



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆటో, రవాణా రంగాల కార్మికులపై ఆర్థిక భారాన్ని మోపేందుకు కేంద్రం లోని బిజెపి పభుత్వం జిఒ నెంబర్ 21ని తెచ్చిందని ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్ ఆరోపించారు. ఆదివారం మండంలోని సాలిపేట సెంటర్లో సిఐటియు ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేశారు. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులపై ఆర్థిక భారాలు పెంచే విధంగా కేంద్రంలో ఉండేటటువంటి బిజెపి ప్రభుత్వం జీవో నెంబర్ 21 తీసుకొచ్చిందని సురేష్ విమర్శించారు. సంక్షేమ బోర్డు సాధన కోసం ఏప్రిల్ 5వ ఢిల్లీలో జరిగే పార్లమెంట్ లాంగ్ మార్చను జయప్రదం చేయాలన్నారు. రాజా మాట్లాడుతూ ఆటో రంగం జిల్లాలో అన్ని మండలాల్లో విస్తరించి వుందన్నారు. సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు వేగూరు వెంకయ్య, ముత్తుకూరు గేటు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు పాకం అశోక్, స్టాండ్ గౌరవ అధ్యక్షులు పచ్చా మధు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాల్తిరెడ్డి రమణమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశురామయ్య, కమిటీ సభ్యులు గణేష్, దయాకర్, భాష, కనకయ్య, అన్నం వెంకయ్య స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. కోటేశ్వరరావు, ఎస్. రమేష్, ట్రెజర్ టి. మణి, బాలకష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.


విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. దాతలు, భక్తులు సహకరించాలని ఎంఎల్ఎ పిలుపుమేరకు పలువురు స్పందిస్తున్నారు. ఆదివారం సన్నపరెడ్డి, నారపరెడ్డి భార్య కళ్యాణి కుమారుడు సాయి రఘురాం కుమార్తె దివ్య శ్రీ రూ.30,832 గ్రాము బంగారానికి సంబంధించి ముచ్చు వేణు భార్య సుజాత రూ. 5,544లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, ఆవుల మాధవరావు, మాల్యాద్రి, లకు అందజేశారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -ఉలవపాడు :మండంలోని కరేడు గ్రామ సచివాలయం పరిధిలో శ్రీ దేవి, భూదేవి సమేత లక్ష్మీపతి వారి దేవస్థానం ఆలయ నిర్మాణానికి ఆదివారం శంకు స్థాపన జరిగింది. ఎంఎల్ఎల మానుగుంట మహీధర్ రెడ్డి హాజరై భూమి పూజ చేశారు. వైసిపి నాయకులు నల్లపురెడ్డి అజీత్ కుమార్ రెడ్డి, మండల ఎస్పై త్యాగరాజు, జడ్పిటిసి, స్థానిక ఎంపీటీసీ పోకూరి లక్ష్మి, పంచాయతీ సర్పంచ్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

'ఆక్స్‌ఫర్డ్'లో ఫేర్‌వెల్



ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కాలేజీలో ఆదివారం విద్యార్థుల ఫెర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల నత్య ప్రదర్శనలు, సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. ముఖ్య అతిథిగా కందుకూరు వాసి, ప్రముఖ సినీ నటుడు దిల్ రమేష్ హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. అనంతరం గత ఏడాది పబ్లిక్ పరీక్షల్లో ఎంపిసి, బైపిసి విభాగాలలో రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ర్యాంకు లను సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అధ్యాపకులను సన్మానించారు. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కరరావు, బెజవాడ నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్, ఇర్ఫాన్ ఉన్నారు.

మొహిద్దీన్‌కు నివాళి

ప్రజాశక్తి -కందుకూరు : రాష్ట్రోపాధ్యాయ సంఘం కందుకూరు జోన్ ఆధ్వర్యంలో ఎస్‌టియు వ్యవస్థాపకులు మగ్దూం మొహియుద్దీన్ 115వ జయంతి వేడుకలు కందుకూరు జోనల్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో ఉపాధ్యాయుల పక్షాన నిలబడి తాను నమ్మిన సిద్ధాంతానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట కమ్యూనిస్టు యోధుడును స్మరించుకోవటం అందరి బాధ్యత అన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ పి కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గద్దగుంట వెంకటేశ్వర్లు, నాయకులు ముల్లూరి మల్లికార్జున మాట్లాడారు. ఎస్టియు జిల్లా కార్యదర్శి వల్లపు మురళి, మాజీ ఆర్థిక కార్యదర్శి కేక కష్ణ, ఉపాధ్యాయ వాణి, కోకన్వీనర్ నాగిశెట్టి మాల్యాద్రి, వివి పాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు కేపీ జాన్సన్ ఉన్నారు.

వరకట్నం వేధింపులకు

వివాహిత మృతి

-భర్త, అత్తమామలు చంపేశారని మృతురాలి తల్లిదండ్రులు అరోపణ

-కేసు నమోదు చేసిన పోలీసులు



మృతురాలు దివ్య

ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని రావూరులో వరకట్నం వేధింపులకు యువతి బలైన సంఘటన శనివారం రాత్రి జరిగింది.వివాహమై నాలుగు నెలలు గడవక ముందే భర్త భార్యని ఉరేసి చంపి ఆత్మహత్యగా చిత్రించాడని గుడ్లూరు మండలం, రావూరుకు చెందిన గొల్లపోలు వెంకట రాజేంద్రపై దగదర్తి మండలం, బోడిగుడి గ్రామానికి చెందిన పోలుబోయిన రఘు రాఘ వయ్య, మాధవి దంపతులు, బంధువులు గుడ్లూరు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పోలీసుల వివరాల మేరకు దగదర్తి మండలం బోడిగుడి గ్రామానికి చెందిన రఘు రాఘవయ్య మాధవిల కుమార్తె దివ్య (21)కు రావూరుకు చెందిన వెంకట రాజేంద్రతో గత నాలుగు నెలల కిందట వివాహం జరిగింది. ఆ సందర్భంగా 18 సవర్ల బంగారం, ఒక ఎకరం పొలం, నగదు రూపంలో కొంత కట్నం రాజేంద్రకు చెల్లిం చారు. పెళ్లి కుమార్తెకి ఎడమ చేయి పనిచే యకపోవడం వల్ల మరింత కట్నం తీసుకు రావాలని భర్త వెంకటరాజేంద్ర, ఆయన తల్లిదండ్రులు కోడలిని తరచూ వేధింపులకు గురిచేసేవారు ఈ విషయంపై దివ్య వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేసింది. ఉన్నదంతా అల్లుడుకే సమర్పించామని, తమ దగ్గర ఏమీ లేదని సర్దుకు పోవాలని పోవాలని చెప్పేవారు. ఈ నేపథ్యంలో భర్త అత్తమామలు మరో ఇద్దరు కుటుంబ సభ్యులు దివ్యను శనివారం రాత్రి ఉరివేసి చంపినట్లు ఆరోపిస్తూ దివ్య తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేయాలని శనివారం రాత్రి అమ్మాయి బంధువులు భారీ ఎత్తున గుడ్లూరు పోలీస్టేషన్‌కు చేరుకున్నారు. అప్పుడు కేసు నమోదు చేయకపోవడంతో ఆదివారం ఉదయం వరకు స్టేషన్ ఆవరణంలోనే మతు రాలి బంధువులు వేచి ఉన్నారు. ఎట్టకేలకు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి ఆదివారం ఉదయం కేసు నమోదు చేశారు. యువతి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తంకావలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'కోటంరెడ్డి సెక్యూరిటీ వెనక్కి..!



ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన సెక్యూరిటీని వెనక్కి పంపారు. శనివారం తనకు ఉన్న 2 ప్లస్ 2 సెక్యూరిటీని ప్రభుత్వం 1ప్లస్1గా తగ్గించింది. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కోటంరెడ్డి మాట్లాడుతూ తనకు వైసిపి విధానాలు నచ్చక బయటకు వచ్చానన్నారు. అప్పటి నుంచి వైసిపి పెద్దలు తనను ఇబ్బందులు పెడుతు న్నారన్నారు. వ్యక్తిగతంగా విమర్శిస్తూ రౌడీలచే బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తనకు భద్రతను పెంచాల్సిన ప్రభుత్వం తన భద్రతను తగ్గించిందన్నారు. అందుకే అసలు తనకు భద్రత వద్దని, తన వద్ద ఉన్న 1 ప్లస్ 1 గన్‌మ్యాన్లను తిరిగి ప్రభుత్వానికి సరండర్ చేస్తున్నానన్నారు. ప్రభుత్వం ఏమి చేసినా తగ్గేదేలే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 175కి 175 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నవారు ఒక్క ఎంఎల్ఎ వ్యతిరేకిస్తే మంత్రులు, ఎంఎల్ఎలు, ప్రభుత్వ పెద్దలు ఇంతలా ఎందుకు తనపై పడుతున్నారో అర్ధం చేసు కోవాలన్నారు. రఘ రామకృష్ణంరాజు కన్నా ఎక్కువ ఇబ్బందులు పెడతారని తెలుసని, అయినప్పటికీ తాను భయపడే ప్రశ్నేలేదన్నారు.తనకు నెల్లూరు రూరల్ ప్రజలు, కార్యకర్తలే రక్షణగా ఉంటారన్నారు. ఒంటరిగా తిరుగుతానని.. ఎవరు ఏం చేసుకుంటారో చేసుకోవ చ్చన్నారు. తన సెక్యూరిటీని మీడియాకు పరిచయం చేయగా ఇద్దరు గన్‌మ్యాన్లు భావోద్వేగానికి గురైయ్యారు. కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎంఎల్ఎ వారిని ఓదార్చారు.

శోకసంద్రంలో గుండవోలు



-రాపూరు : రాపూరు మండలం, వెలుగోను జంక్షన్ వద్ద శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మతుల సంఖ్య మూడుకు చేరింది. రాపూరు నుంచి గుండవోలు కు వెళుతున్న మోటారు బైక్ ను పెంచలకోన నుంచి రాపూరు కు అతివేగంగా వస్తున్న కారు ఢీకొన్న సంగతి పాఠకులకు విదితమే. ఈ ప్రమాదంలో గంగోడి రాణా ప్రతాప్ తో పాటు ఆయన కుమార్తె వైష్ణవి అక్కడికక్కడే మతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో గాయపడిన ప్రతాప్ కుమారుడు గంగోడి సిద్ధార్థ(9) నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మతి చెందాడు. రోడ్డు ప్రమాదంలో ఓవైపు భర్తను, కూతుర్ని కోల్పోయిన తల్లి ప్రభావతి కొడుకైనా క్షేమంగా ఇంటికి తిరిగి వస్తాడని ఆశతో ఉండింది. అయితే కొడుకు కూడా మతి చెందడంతో ఆమె బోరున విలపిస్తోంది. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతిచెందడంతో గుండవోలు గ్రామం శోకసంద్రమైంది.

'రెవెన్యూ'లో అక్రమాల కారణంగా హత్యలు

❍అధికారులపై వైసిపి నేతలు ఒత్తిడి

❍భూ రికార్డులు తారుమారు

❍టిడిపి నేతలు 'ఇంటూరి, శివరాం ఆరోపణలు



మాట్లాడుతున్న ఇంటూరి, దివి శివరాం

ప్రజాశక్తి -కందుకూరు

నియోజకవర్గంలో రెవెన్యూ శాఖ అధికారులు చేత వైసిపి నాయకులు అక్రమాలు చేయించడంతో హత్యలు జరిగే పరిస్థితి ఏర్పడిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ఇంటూరి నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వలేటివారిపాలెం మండలం, చుండి అయ్యవారిపల్లి గ్రామంలో ఇటీవల ఎకరా భూమి కోసం జరిగిన ఘర్షణలో మల్లెబోయిన అంజయ్య ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. లింగసముద్రం మండలంలో కోర్టు ద్వారా సాధించుకున్న భూమిని ఓ వైసిపి నాయకుడు ఒత్తిడితో తహశీల్దార్ ఆన్‌లైన్‌లో ఇతరుల పేర్లు ఎక్కించడంతో విక్రయిం చుకున్నారన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా నియోజకవర్గంలో రెవిన్యూ శాఖలో జరుగుతున్న అక్రమలు జరుగుతు న్నాయన్నారు. కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాల పేరుకు వంద పడకల ఆసుపత్రి అయినా ప్రజలకు సరైన వైద్యసేవలు అందడం లేదన్నారు. ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్‌గా ఉన్న ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి ఆసుపత్రి అభివద్ధి కోసంకృషి చేయాలన్నారు. చిన్నపాటి వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కి రోగులను రిఫర్ చేయడం ఆనవాయితీగా మారిందన్నారు. మందులు తోపాటు వైద్య పరీక్షలకు ప్రయివేటు వ్యక్తుల వద్దకు బయటకు పంపుతున్నారన్నారు. మున్సిపాలిటీ ఆదాయం పెంచడానికి షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నామని చెబుతున్నా వస్తున్న ఆదాయం ఏమవుతుందో అర్థం కావడం లేదన్నారు. సమ్మర్ స్టోరుజీ ట్యాంకు వద్ద దాదాపు కోటి రూపాయలకు పైగా ఖర్చుపెట్టి నిర్మించి తలపెట్టిన పార్కులో వాటర్ ట్యాంక్ చేపట్టడాన్ని వారు తప్పుపట్టారు. మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్న సిమ్మింగ్ పూల్ లీజుకు తీసుకున్న వారు ఎవరు డబ్బులు కట్టడం లేదని వారిపై ఎలాంటి చర్యలు కనిపించడం లేదన్నారు. రామాయపట్నం పోర్టుకు అనుసంధానంగా ప్రయివేటు వ్యక్తులు నిర్మించ తలపెట్టిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టుకి అవసరానికి మించి భూమి సేకరించడాన్ని వారు తప్పుపట్టారు.ఈ నేపథ్యంలో ఈ దుర్మార్గపు జగన్మోహన్ రెడ్డి పాలన పోవాలని కోరుకునే ప్రజలు లోకేష్ పాదయాత్రను విజయ వంతంగా నడిపిస్తారన్నారు.టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, గోచిపాతల మోషే, ఎన్ వి సుబ్బారావు, చిలకపాటి మధు, షేక్ రఫీ ,కూనం నరేంద్ర పాల్గొన్నారు.

నిషిత ప్రతిభ



ప్రజాశక్తి -నెల్లూరు :నెల్లూరు నగరంలోని శ్రీ సాయి మహావిద్యాలయ విద్యార్థినికి జిల్లా స్థాయి మంచి ప్రతిభ ప్రదర్శించింది. జిల్లా స్థాయిలో ఇటీవల నిర్వహించి ప్రతిభ టాలెంట్ పరీక్షల్లో రెండో స్థానం సాధించింది. జిల్లాలో 150 ప్రైవేట్ స్కూల్స్ నుండి 5000 మంది 10 వ తరగతి విద్యార్థులతో జరిగిన ఎంఎంటిఎస్ఇ టాలెంట్ టెస్టులో సాయి విద్యాలయం నుంచి 10వ తరగతి చదువుతున్న బి. నిషిత జిల్లా స్థా యిలో ద్వితీయ స్థానం సాధించింది. నగరంలోని టౌన్ హాల్లో జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో అతిథుల చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు.

కుట్రలతో 'యువగళం' యాత్రను ఆపలేరు : టిడిపి



నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -కందుకూరు

నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ముఖ్యమంత్రికి నిద్ర పట్టడం లేదని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా యువగళం పాదయాత్ర ఆగదన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా, పట్టణంలోని 22వ వార్డులో ఆదివారం నాగేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వార్డులోని ముస్లిం మహిళలు, యువకులు భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర జరిగిన పది రోజులలోనే ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సష్టించిందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో కష్టాలు పడుతున్న వారంతా లోకేష్ దగ్గరకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారన్నారు. అది జగన్మోహన్ రెడ్డికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావుతో వార్డులోని మహిళలు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గారు ముస్లింల కోసం రంజాన్ తోఫా, నిరుపేద ముస్లింల వివాహానికి దుల్హన్ పథకం, బిడ్డల చదువుల కోసం విదేశీ విద్య, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఎంతో మందికి రుణాలు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు దివి శివరాం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో ముస్లిములకు ఎంత మేలు జరిగిందో, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎంత మోసం జరిగిందో ఆలోచించాలన్నారు. రానున్న ఎన్నికల్లోటిడిపిని ఆదరించాలన్నారు. అనంతరం వార్డులో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భాస్కరుని సుధాకర్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర కమిటీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే, బత్తిన ఆదెమ్మ, నియోజకవర్గ కమిటీ నాయకులు నాదెండ్ల వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు, షేక్ మున్నా, మాజీ కౌన్సిలర్ మహర్షి శ్రీను, పట్టణ కమిటీ నాయకులు సవిడి బోయిన వెంకటకష్ణ, షేక్ సలాం పాల్గొన్నారు.

ధనుష్ ఎంపికపై హర్షం

ప్రజాశక్తి-సీతారామపురం : నేషనల్ బిజినెస్ ఎక్సిలెన్స్ 2023 అవార్డుకు ఉదయగిరి టిడిపి యువనేత పారిశ్రామికవేత్త బొల్లినేని ధనుష్ ఎంపిక కావడంపై మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరమ్ ఆధ్వర్యంలో నోవోటెల్ హోటల్‌లో శనివారం నిర్వహించిన నేషనల్ బిజినెస్ ఎక్సిలెన్స్ 2023, అవార్డుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేషనల్ బిజినెస్ ఎక్సిలెన్స్ 2023, అవార్డులకు ఎంపికైన బొల్లినేని ధనుష్‌ను అభినందిస్తూ గవర్నర్ అవార్డును ప్రదానం చేశారు. నేషనల్ బిజినెస్ ఎక్సిలెన్స్ 2023, అవార్డులకు ఎంపికైన బొల్లినేని ధనుష్‌కు మండలానికి చెందిన పలువురు టిడిపి నేతలు, అభిమానులు అభినందనలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన ధనుష్ ఈ అవార్డుకు ఎంపికకావడం ఈ ప్రాంత ప్రజలుగా తమకు గర్వకారణంగా ఉందని యువద హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరులోని పట్టణంలోని ఎఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో అఖిలభారత యాదవ మహా సంఘం వారి ఆధ్వర్యంలో యాదవ ప్రతినిధుల ఆత్మీయ కలయిక ప్రోగ్రామ్ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్‌పిటిసి వైసిపి నాయకులు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిలకా ఆదిశేషయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ యాదవ సోదరులకు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు ఉపయోగించుకుని యాదవ సోదరులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విట్టపు లలితారామ్ యాదవ్, రాష్ట్ర యువత అధ్యక్షులు కొల్లు మధుబాబు యాదవ్, జాతీయ ఉపాధ్యక్షులు పద్దాల గోపాల్ యాదవ్, మహిళా అధ్యక్షులు పెంచుల్లా పద్మజ యాదవ్, నాయకులు మానం నిరంజన్ యాదవ్, శైలజ యాదవ్, శ్రీకృష్ణ సేవాసమితి సభ్యులు, పలు యాదవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డిబిఎస్‌లో విజయవంతంగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-కావలి : విలువలతో కూడిన విద్యతో పాటు ఉద్యోగ కల్పన కూడా డి.బి.ఎస్.కే సాధ్యమని కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి.ఎల్. సురేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం డి.బి.ఎస్.ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన బహుళ జాతీయ కంపెనీ హెచ్.సి.ఎల్.కు జరిగిన ఆఫ్ క్యాంపస్ ఎంపికలకు సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి జరిగిన బృంద చర్చలతో పాటు వ్యక్తిగత మౌఖిక పరీక్ష నిర్వహించారు. వీరిలో 120 మంది ఉద్యోగాలకు ఎన్నిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డి.బి.ఎస్. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి.సుధీర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇటువంటి మంచి అవకాశాలను వినియోగించుకొని ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి.రావు మాట్లాడుతూ డి.బి.ఎస్. కళాశాలలో కొలువుల జాతర జరిగిందని ఇంత మంది విద్యార్థులు ఉద్యోగానికి ఎంపికవడంపై ఆయన సంతోషం వెలిబుచ్చారు. కళాశాల ఎ.ఒ. జి.రమేష్‌బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.నాగకిషోర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'పవనన్న ప్రజాబాట'

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరంతరాయంగా నిర్వహిస్తున్న పవనన్న ప్రజాబాట ఆదివారం 265వ రోజు కొనసాగింది. 54వ డివిజన్, వెంకటేశ్వరపురం, జనార్దనరెడ్డి కాలనీ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో విజయవంతంగా నడుస్తుందనిజనసేన పార్టీ, నెల్లూరు సిటీ నియోజకవర్గం కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు.

బట్రకాగొల్లులో గ్రావెల్ దందా..

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని బట్రకాగొల్లు గ్రామంలో యథేచ్ఛగా అక్రమ గ్రావెల్ దందా కొనసాగుతుంది. ట్రాక్టర్లలో జేసీబీల ద్వారా దర్జాగా ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు తెలియజేసినా ఫలితం లేదని వాపోతున్నారు. నార్త్ మోపూరు కేంద్రంగా చేసుకొని అంతా తరలిస్తున్నారని డ్రైవర్లు లైసెన్సులు లేకుండా అధిక స్పీడ్‌తో ట్రాక్టర్లను నడపడంతో ప్రమాదాలు జరిగితే ఎవరి బాధ్యత అంటూ విమర్శిస్తున్నారు. అడ్డూఅదుపు లేకుండా ప్రభుత్వ సంపదను కొల్లగొడుతుండడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పగలు లేకుండా అక్రమ గ్రావెల్ తరలిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు హెచ్చరించినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. నార్త్ మోపూరు గ్రామానికి చెందిన నెల్లూరు నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రభుత్వ సంపదను దోచుకుంటూ వారు అదుపు లేకుండా ట్రాక్టర్లు రేయింబవళ్లు తిరుగుతున్నాయన్నారు. ఈ గ్రామంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఉన్నా లైసెన్స్ లేని డ్రైవర్లు అధిక స్పీడుతో ట్రాక్టర్లో గ్రావెల్ తరలించకపోవడం దుర్మార్గపు చర్యగా కొనియాడారు. ఇలాంటి వ్యక్తులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

విజయవంతంగా గ్రిగ్ పోటీలు

ప్రజాశక్తి-కావలి : కావలి జోన్ 98వ గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్స్ ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ విజేతలుగా సీనియర్స్ బాలుర విభాగంలో డాక్టర్ లక్ష్మీశ్వర్రావు విశ్వోదయ బాలుర పాఠశాల 50 పాయింట్లు సాధించి ఛాంపియన్‌షిప్‌ను సాధించారు. బాలికల విభాగంలో తుమ్మలపెంట బాలికల గురుకుల పాఠశాల బాలికలు 50పాయింట్లు సాధించి, ఛాంపియన్‌షిప్‌ను సాధించుకున్నారు. బాలుర విభాగంలో టై జరిగి కావలి, బిట్రగుంట జిల్లాపరిషత్ హైస్కూల్లు సాధించారు. బాలికల జూనియర్ విభాగంలో విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల సాధించుకుంది. స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్ విజేతలుగా సీనియర్స్ బాలుర విభాగంలో రాజువారి చింతలపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, బాలికల విభాగంలో తుమ్మలపెంట గురుకుల పాఠశాల క్రీడాకారులు సాధించుకున్నారు. జూనియర్స్ బాలుర విభాగంలో కావలి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, బాలికల విభాగంలో కొత్తపల్లి ఉ.వ.హైస్కూలు బాలికలు సాధించారు. వ్యక్తిగత ఛాంపియన్ షిప్‌లను బాలురలో కొట్టుబడిపాలెం జిలాపరిషత్ హైస్కూల్ పి.కిరణ్, బాలికలలో తుమ్మలపెంట గురుకులపాఠశాల విద్యార్థిని ఆర్.భార్గవిలు సాధించుకున్నారు. జూనియర్స్ బాలుర ఛాంపియన్ విభాగంలో కావలి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన కృష్ణ చైతన్య, బాలికల విభాగంలో కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని పి.శరణ్యలు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.బి.నీరజ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి చిరంజీవి, జె.బి.కళాశాల పి.డి.డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెటరన్ క్రీడా పోటీల్లో నెల్లూరు సత్తా..

- 32 బంగారు, 9 వెండి, 5 కాంస్య పతకాలు కైవసం

ప్రజాశక్తి-కావలి : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో 2 నుండి 4వ తేదీ వరకు జరిగిన 5వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ గేమ్స్ క్రీడా పోటీల్లో నెల్లూరు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. క్రీడా పోటీలలో రాష్ట్రం తరఫున నెల్లూరు జిల్లా నుండి 13 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొత్తం 32 బంగారు, 9 వెండి, 5కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. వీరిలో వై.కోటేశ్వరమ్మ 75 ప్లస్ విభాగంలో డిస్కస్‌త్రో, హ్యామర్‌త్రో, షాట్‌పుట్, వరుసపందేల్లో బంగారు పతకాలు సాధించారు. జె.వసుంధర 75ప్లస్ విభాగంలో రిలేలో కలిపి మొత్తం 5 బంగారు పతకాలు సాధించారు. పి. రాజా గోపాల్ 50 ప్లస్ విభాగంలో డిస్కస్, జావెలిన్, షాట్‌పుట్‌లో మొత్తం 3 బంగారు పతకాలు సాధించారు. కె.సునీత 40 ప్లస్ విభాగంలో 4 బంగారు పతకాలు సాధించారు. ఎ.జయలక్ష్మి 35ప్లస్ విభాగంలో 2 బంగారు, డిస్కస్ త్రోలో వెండి, లాంగ్ జంప్‌లో కాంస్య పతకం సాధించారు. ఎ.తులసమ్మ 65 ప్లస్ విభాగంలో లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌లో బంగారు, హై జంప్‌లో వెండి పతకాలు సాధించారు. కె.వరలక్ష్మి 60 ప్లస్ విభాగంలో లాంగ్ జంప్ బంగారు, 100 మీటర్ల పరుగులో వెండి, 200 మీటర్ల పరుగులో కాంస్య పతకాలు సాధించారు. పి.బాల కొండయ్య 80 ప్లస్ విభాగంలో 800, 200 మీటర్ల పరుగులో 2 బంగారు, 100 మీటర్ల పరుగులో కాంస్య పతకాలు సాధించారు. కె.రామిరెడ్డి 80 ప్లస్ విభాగంలో డిస్కస్ త్రో, జావెలిన్ త్రో లో బంగారు,100 మీటర్ల పరుగులో వెండి పతకం సాధించారు. డి.వెంకట పద్మావతి 50 ప్లస్ విభాగంలో హైజంప్, ట్రిపుల్ జంప్‌లో, లాంగ్ జంప్‌లో వెండి పతకం సాధించారు. ఎం.సాధిక్ శంకర్ 65 ప్లస్ విభాగంలో డిస్కస్ త్రోలో వెండి, జావెలిన్ త్రో లో కాంస్య పతకాలు సాధించారు. బి.హైమావతి 60 ప్లస్ విభాగంలో 800 మీటర్ల పరుగు లో బంగారు, 200 మీటర్ల పరుగులో వెండి, 100 మీటర్ల పరుగులో కాంస్య పతకాలు సాధించారు. లలిత 65ప్లస్ విభాగంలో జావెలిన్‌త్రోలో వెండిపతకం సాధించారు.

కబడ్డీ పోటీల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కోవూరు : ఫిబ్రవరి 10, 11, 12 తేదీలలో కోవూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల వాల్ పోస్టర్‌ను రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి ఆదివారం విడుదల చేశారు. ఈ పోటీలకు క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రీడాకారులకు అన్ని వసతులు కల్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐ రామకృష్ణారెడ్డి, లవకుమార్, విజయానందం, జానస్, విజయ్ బాబు, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ ఆములూరు పంచాయతీ పరిధి గొల్లపాలెం గ్రామ సమీపంలో ఆదివారం కనకదుర్గమ్మకు అత్యంత వైభవంగా గ్రామస్తులు పొంగళ్లను ఏర్పాటు చేశారు. గుడారులను ఏర్పాటు చేసి భారీ ముగ్గుతో అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేపట్టారు అనేక మంది తిలకించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో వేడుకలు నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది.

జిల్లాలో పకడ్బందీగా పరివర్తన 2.0 అమలు

ప్రజాశక్తి-నెల్లూరు

నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా ఎస్ఇబి అధికారుల సహకారంతో పరివర్తన 2.0 కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి తెలిపారు. జిల్లాలో నాటుసారా తయారు, విక్రయం చేసే కుటుంబాలను గుర్తించి వారికి జిల్లా అధికారులు ఈ నాటుసారా వల్ల కలిగే అనర్థాలను వివరించి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు చేపడుతున్న కార్యక్రమ వివరాలు డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కె.వి.సాంబశివారెడ్డి మాటల్లో...

డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి.సాంబశివారెడ్డి



ముఖాముఖి

ప్రశ్న. జిల్లాలో నాటుసారా తయారు చేస్తున్న కుటుంబాలను ఎన్నింటినీ గుర్తించారు. ప్రభుత్వం ఆ కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు ఎటువంటి చర్యలు తీసుకుంటుంది..?

జవాబు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు ప్రోత్సాహంతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగం, పోలీసుల సంయుక్త కృషితో నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు డిఆర్‌డిఎ ప్రాజెక్టు పరివర్తన 2.0 పేరుతో ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం అమలులో భాగంగా బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప గ్రామానికి చెందిన నాటుసారా తయారీ చేసే 17 కుటుంబాలను గుర్తించాం. నాటుసారా తయారీ వల్ల, విక్రయించడం వల్ల కలిగే అనర్థాలను వివరించి, చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టాం. అదే సమయంలో వారి కుటుంబ పోషనకు ప్రత్యేమ్నాయ ఏర్పాట్లు చేసుకొనేందుకు తక్కువ వడ్డీతో రుణసౌకర్యం కల్పించాం. రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో కలెక్టర్ సమక్షంలో రుణం రూపంలో రూ.17 లక్షలు మెగా చెక్కును విడుదల చేశాం.

ప్రశ్న. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి రుణంగా ఎంత నగదు అందజేశారు. ప్రభుత్వం అందజేసిన నగదుతో ఏయే వ్యాపారాలు చేసుకొనే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.?

జవాబు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో జిల్లాలో నాటు సారా తయారు చేస్తున్న 17 కుటుంబాలను గుర్తించాం. ఒక్కొక్క కుటుంబానికి రుణంగా ఒక్కొక్క లక్ష నగదు అందజేశాం. ఈ నగదుతో ప్రత్యామ్నాయ జీవనోపాధులైన మేకలు, గొర్రెల పెంపకం, చిన్న తరహా వ్యాపారాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. నాటుసారా తయారీ దారులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ నాటుసారా తయారీని పూర్తిగా నిలుపుదల చేసి, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉపాధి పొందాలని పిలుపు నిచ్చాం.

ప్రశ్న. యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు డిఆర్‌డిఏ ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందుకు తగిన విధంగా శిక్షణ కార్యక్రమాలు ఏమైనా నిర్వహిస్తుందా..?

జవాబు. యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సిడాప్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నాం. నగరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రావెల్ ఎండ్ టూరిజం మేనేజ్‌మెంట్ కాలేజీలో టూర్ మేనేజర్, ఫెసిలిటీ మేనేజర్, మీటింగ్ కాన్ఫరెన్స్, ఈ వెంట్ ప్లానర్ తదితర అంశాల్లో యువతకు శిక్షణ ఇస్తున్నాం. ఈ శిక్షణా తరగతులకు హాజరైయ్యే యువతకు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐఐటిటిఎం వారు చూపించే ఉపాధిలో యువత చేరి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు పొందిన వారు తమ తోటి యువతకు ఈ అవకాశాన్ని వివరించి సద్వినియోగం చేసుకొనేందుకు కృషి చేయాలన్నారు.



వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

మండలంలోని మురుగళ్ల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల, గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్‌సిటీ చెన్నయ్ వారు సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 2000 మందికి రోగులకు వైద్య సేవలు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ రజనీకాంత్ మురగళ్ల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని తనను కోరారని తెలిపారు. ఆ గ్రామంతో అవినాభావ సంబంధం ఉండటం వల్ల ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1500 మంది వస్తారనుకున్నామని, సుమారు 2000 మంది హాజరయ్యారని తెలిపారు. అనంతరం డాక్టర్ రజనీకాంత్ లివర్ ట్రాన్స్‌లేషన్ సర్జన్, డాక్టర్ నీరజ మాట్లాడుతూ మెగా వైద్యశిబిరం నిర్వహించడం ముఖ్య ఉద్దేశం గ్రామాల ప్రజలు కార్పొరేట్ వైద్యానికి దూరంగా ఉండటం వల్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ ప్రణీత్, డాక్టర్ హారిక, ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు మంచి సలహాలు సూచనలు అందజేశారు.

'యువగళం' జెండా ఆవిష్కరణ



ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఆదివారం కావలి టిడిపి కార్యాలయం వద్ద నారా లోకేష్ 'యువగళం' పతాకాన్ని పార్టీ శ్రేణుల మధ్య ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ టిడిపి తెలుగుతేజం, యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర తలపెట్టి పదిరోజులు పూర్తయిందన్నారు. 100 కిలో మీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కావలి టిడిపి కార్యాలయం వద్ద యువగళం జెండాను ఆవిష్కరించామన్నారు. ఈ జెండా ఎలాగైతే రెపరెపలాడుతుందో అదే విధంగా పాదయాత్ర కూడా కళకళలాడుతూ విజయవంతం కావాలని కోరుతున్నామరు. ఆయన పాదయాత్ర కావలి నియోజకవర్గానికి ఎప్పుడు వస్తుందా.. అని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్.మస్తాన్, నెల్లూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి పందల రమణమ్మ, దగదర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రిన్, నాయకులు తాళ్లూరు సుధాకర్, కావలి పట్టణ పార్టీ ముఖ్య నాయకులు శానం హరి, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు నాయుడు, హరీష్, గొట్టిపాటి రాము, నలమోతు శ్రీనివాసులు, మనోహర్, వర్తినేని శ్రీనివాసులు, కొల్లూరి నారాయణ, చల్ల శ్రీహరి, కావలి వెంకటేశ్వర్లు, చెన్నూరు అరుంధతీయవాడ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు



కేన్సర్‌పై ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల పేర్కొన్నారు. మర్రిపాడు, ఇస్కపల్లి, రామానాయుడుపల్లి గ్రామాలలో కేన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కేన్సర్ ఎక్కువగా బయట షాపుల్లో విక్రయించే తినుబండారాలు, పొగాకు, గుట్కాల వల్ల వస్తుందని వాటి వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. జీవితంలో చోటుచేసుకునే ఉ రుకుల పరుగుల జీవితం, జీవన వైవిధ్యాలు కేన్సర్ వ్యాధి బారిన పడేలా చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా నాయకులు ఖాసింబీ, రమణమ్మ, అంగన్‌వాడీ టీచర్, ఎస్థాని, ఎఎన్ఎం రమణమ్మ, ఆశ వర్కర్ సుబ్బమ్మ, మహిళలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 23వ వార్డులో సిపిఎం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పి.డి.ఎఫ్. ఎం.ఎల్.సి. అభ్యర్థి మీగడ వెంకటే శ్వరరెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కృష్ణయ్య, కె చెన్నయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పెంచలనరసింహం, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

సిపిఎస్ రద్దు చేయాలని, పిఆర్‌సి, డిఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి శివప్రసాద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని యుటిఎఫ్ మండల విస్తృతస్థాయి సమావేశం నిరంహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడలని పిలుపునిచ్చారు. జీతాలు ఒకటవ తేదీన ఇవ్వాలని డిమాండ్ చేసే పరిస్థితికి వచ్చామని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వం చేయడం లేదని విమర్శించారు. 3 4 5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేసి విద్యా వ్యవస్థను నాశనం చేశారని మండిపడ్డారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులైన పి.బాబు రెడ్డి, మీగడ వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించి, యుటిఎఫ్ సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి ఆర్.నాగార్జున, సీనియర్ నాయకులు మేడసాని సుబ్బారావు, హరిచంద్ర ప్రసాద్, ఎల్‌వి నారాయణ, డి.వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, వి.వెంకట సుబ్బయ్య, వి.సుబ్రహ్మణ్యం, ఎల్‌వి రమణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివప్రసాద్

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-కోవూరు



రక్తదానం చేయడం అనేది ప్రాణదానంతో సమానమని కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే రామకృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని ఇనుమడుగు గ్రామంలో ఆదివారం వివేకానంద విభజన సంఘం, రెడ్‌క్రాస్ వారి సహకారంతో విభజన సంఘ అధ్యక్షులు మారంరెడ్డి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రామకృష్ణారెడ్డి ఎంపిడిఓ శ్రీహరి మారంరెడ్డి వంశీధర్‌రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామంలోని యువకులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఎంపిడిఓ శ్రీహరి మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేస్తే శరీరం బలహీన పడిపోతుందని అపోహ ఉందని అది సరికాదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర రావు, ప్రగతి యోగేంద్రం చైర్మన్ గుణపాటి భూపేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, దాడి శ్రీనివాసులు నాయుడు, మల్లూరి కృష్ణ, కాకర్లపర్తి దిలీప్, కే నందారెడ్డి, పెరమారెడ్డి సురేష్ రెడ్డి, సీతాలం శ్రీకాంత్, కాకి శ్రీను, సుధీర్, తదితరులున్నారు.

ఆర్‌టిసి బస్సును ఢీకొన్న లారీ

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలం లోని పొంగూరు కండ్రిక వద్ద నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై ఆర్‌టిసి బస్సును లారీ ఢీ కొట్టిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. పొగమంచు విపరీతంగా ఉన్నందున ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని స్థితిలో కడప నుండి నెల్లూరు వెళ్తున్న వాకాడు డిపో బస్సును కృష్ణపట్నం పోర్టు నుండి బళ్లారి వైపు బొగ్గుతో వెళు తున్న లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. లారీ ముందు భాగం దెబ్బతినగా డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ డ్రైవర్‌ను 108 వాహనంలో మర్రిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

వికలాంగులకు ప్లేట్, బౌల్ వితరణ

ప్రజాశక్తి-కావలి



గంగి శెట్టి వెంకట సుబ్బా రావు అనే దాత వికలాం గుల కాలనీలో వికలాం గులకు అన్నం ప్లేటు, బౌలు వితరణగా ఆదివారం అందజేశారు. కాగా ఆయన ప్రతి సంవికలాంగులకు ఏదో ఒక వస్తువును వితరణగా ఇస్తూనే ఉన్నారు. కార్యక్రమంలో సోషియల్ వర్కర్ నటరాజ పిళ్లై.మండవ వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం "ఏదో ఒక వస్తువును దాత, ఒకసారి స్టీలు టిఫిన్లు, గొడుగులు, హాట్ బాక్స్‌లు, పప్పుల డబ్బాలు ఇస్తూ ఉంటారన్నారు. మావికలాంగులు, కాలనీవాసులు ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం జక్కపల్లి గూడూరు గ్రామ పంచాయతీలోని కమ్మపాలెంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు రైతులకు గిట్టుబాటు ధరలు, సిమెంట్ రోడ్లు, వీధి దీపాలు, నిత్యావసర వస్తువులు, మహిళలపై అఘాయిత్యాలు జరిగాయని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా లేని పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని, ప్రజలు తీవ్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తు చేశారు. అదే ఉత్సాహంతో సైకో పోవాలి-సైకిల్ రావాలని గ్రామంలోని మహిళలు, యువకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్.సుదీర్‌బాబు, కృష్ణారెడ్డి, కాండ్ర రఘురామయ్య, కండ్లగుంట్ల హజరత్తయ్య, కేకే రెడ్డి, యర్రం వెంకటేశ్వర రెడ్డి, బి శివయ్య, మధు, తిరుపతి, సాధనాల శేఖర్, కష్ణంనాయుడు, కొమ్మి ఆనంద్ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-అల్లూరు : గిరిజనులకు చెందిన కార్పొరేషన్ నిధులను సర్వం దోచుకున్నారని మాజీ జెడ్‌పిటిసి బీద గిరిధర్ అధికార పార్టీపై ఆగ్రహం వ్యక్తపరిచారు. ఆదివారం మండలంలోని చింతకుంట, చాకిరేగుంట గ్రామాలలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రాన్ని కార్యక్రమాన్ని చేపట్టగా అనేక పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలు, గిరిజనులు అభివృద్ధి చెందారని వెల్లడిం చారు. మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. జగన్మోహన్ రెడ్డి అంతా దోచుకుంటూ కల్లబొల్లి హామీలు చెప్పడం తప్ప ఇంకేమీ లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తప్ప ఈ ప్రభుత్వంలో ఏనాడు అభివృద్ధి జరగలేదని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.



విజయవంతంగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక పరిధిలోని షిరిడి సాయిరాం కళాశాల ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విశేష స్పందన లభిస్తుందని డాక్టర్ ఎమ్.వి.రమణయ్య తెలిపారు. జెట్టి శేషారెడ్డి, మెమోరియల్ ట్రస్ట్ జెవివి నాయకులు పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని దృఢ సంకల్పంతో ఈ వైద్యశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాల నుండి అనేకమంది ఈ వైద్య శిబిరానికి తరలిరావడం ఆత్మకూరు జన విజ్ఞాన వేదిక శాఖ కృషి చేస్తుందన్నారు. సుమారు 100 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకొని వైద్యం పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అనూష వైద్య పరీక్షలు నిర్వహించారు. జెవివి జిల్లా నాయకులు హరికృష్ణ, అధ్యక్షుడు వంటేరు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, కామయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంధాని, కృష్ణప్రసాద్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-సీతారామపురం



ప్రమాణ స్వీకారం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

సీతారామ పురం, ఉదయగిరి మండలాల యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఉదయ గిరిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.వి.శేషులు హాజరయ్యారు. మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా గొడ్లవీటి వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా భోగ్యం శ్రీనివాసులు, కోశాధికారిగా సి.హెచ్.ప్రతాప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వి.వి.శేషులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యోగులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరైంది కాదని వారిపై అనుకూలమైన వైఖరి అనుసరించడం సరైన పద్ధతిని ప్రభుత్వానికి హితవు పలికారు. ఉపాధ్యాయులకు పెన్షనర్లకు 1వ తేదీన జీతాలు చెల్లించాలని డిఎ అరియర్స్‌కు షెడ్యూల్ ప్రకటించాలని సిపిఎస్ రద్దు చేస్తూ ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాలని 2023 జులై నుండి 12వ పిఆర్‌సి అమలు చేయాలన్నారు. కావున త్వరగా పిఆర్‌సి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధ నేతర, నాడు-నేడు పనుల నుంచి మినహాయింపునిచ్చి కేవలం బోధనకే ఉపాధ్యాయులను పరిమితం చేయాలని ఆయన కోరారు. నూతన కమిటీల ఎన్నికల అధికారిగా జిల్లా కౌన్సిలర్ ఎడమ తిరుపతయ్య వ్యవహరించారు.

యువతకు ఆదర్శంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జరిగిన కార్యదర్శి నివేదిక వచ్చే యువతరానికి ఆదర్శంగా ఉండాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి వి శేషులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎఆర్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయగిరి, సీతారామపురం మండలాల యుటిఎఫ్ కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని మండలశాఖ అధ్యక్షులు ఎస్ఎం జి వరప్రసాద్ రాజు అధ్యక్షన ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందేనని, ప్రత్యామ్నయంగా ప్రవేశ పెడతామంటున్న జిపిఎస్‌ను ఒప్పుకునే పరిస్థితి లేదని మండి పడ్డారు. నవరత్నాల్లో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలో భాగంగా ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నామని కొత్తగా కోరే కోరిక ఏం కాదని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని అమలు కోసం పాత పెన్షన్ ను పునరుద్దావించాలని యుటిఎఫ్ చేపట్టే సంకల్ప దీక్షను భగ్నం చేశారని దుయ్యబట్టారు. అలాగే జిల్లా కార్యదర్శి ఇ.తిరుపతయ్య రాష్ట్ర కౌన్సిలర్ కె.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 1వ తేదీ జీతాలను చెల్లించాలని ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉదయగిరి, సీతారామపురం మండలాల నూతన మండల అధ్యక్షులు కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఉదయగిరి మండల శాఖ అధ్యక్షులుగా షేక్ ఎం డి కరీముల్లా, (మున్నా) ప్రధాన కార్యదర్శి ఎన్.రామకృష్ణ గౌరవాధ్యక్షులుగా జి.ఎలీషా, సీతారామపురం అధ్యక్షులు బి.శ్రీనివా సులు, ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, గౌరవాధ్య క్షులు షేక్ జి.రంతు జాని ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో రెండు మండలాల 110 మంది ఉపాధ్యా యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వి వి శేషులు

సిఫ్‌సి ప్రోడక్ట్ పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పాతాళపల్లిలో స్వేచ్ఛ సొసైటీ చైర్మన్ చైతన్య కిరణ్ ఆదేశాల మేరకు పాడిపశు వుల పెంపుడు జంతువులకు దాణాను (సిఫ్‌సి) ప్రోడక్ట్ సొసైటీ చైర్మన్ అనుమతితో తిరుపతి, నెల్లూరు, రాయలసీమ జిల్లాల స్వేచ్ఛ సొసైటీ రీజనల్ డివిజన్ ఇన్‌చార్జ్, అగ్నేష్ ఎన్‌జిఒ ప్రెసిడెంట్ కె.వి.రమణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ సొసైటీ కార్యక్రమాలను ఒక్కొక్కటిగా తిరుపతి, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో కూడా ప్రారంభించబోతున్నా మన్నారు. సొసైటీ కార్యక్రమాలను జిల్లాలో మొదలుకావడంతో సంతోషించామని, ఆలానే కంటి సమస్యలు, బ్యాంకింగ్ సెక్టార్స్, కేంద్ర ప్రభుత్వ పెన్షన్ పథకం, ఆర్థికాభివృద్ధి, వంటివి కూడా ఒక్కొక్కటిగా మొదలు కాబోతున్నాయని తెలిపారు. కార్యక్రములో పాతాళపల్లి మాజీ సర్పంచ్ చల్లా సంపూర్ణమ్మ, అనంతసాగరం పి.ఎ.సి.ఎస్. డైరెక్టర్ చల్లా వెంకట రమణ రెడ్డి, స్వేచ్ఛ సొసైటీ మండల కన్వీనర్ బొజ్జా మోషే, రైతులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి

కావలి బ్రాహ్మణ మహా సంఘం తరపున శ్రావణి, వెంగళరావు నగర్ కుటుంబంకి ఆర్థికసాయంగా ఆదివారం రూ.9వేలు, రూ.4 వేలు విలువచేసే ఫల సరుకులను వారి ఇంటి వద్దకు వెళ్లి బ్రాహ్మణ మహా సంఘం ప్రెసిడెంట్ పివిఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎవి రమణమూర్తి, ఆ ప్రాంత కార్యదర్శి ఎ వి చలపతిరావు వారికి ఈ సాయాన్ని అందించారు.